ఎం.ఏ., తెలుగు, ప్రథమ సంవత్సరం
సెమిస్టర్ - 1, పేపర్ - 3
**అలంకార శాస్త్రం**
● సంపాదకులు : డా.ఎస్.రఘు


పాఠ్యభాగ రచయితలు

● **ఆచార్య కాత్యాయని విద్మహే**
పూర్వాధ్యక్షులు, తెలుగుశాఖ
కాకతీయ విశ్వవిద్యాలయం
(యూనిట్ : III - 1, యూనిట్ - IV)

● **ఆచార్య మసన చెన్నప్ప**
పూర్వాధ్యక్షులు, తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం
(యూనిట్ : II - 2, 3, 5)

● **ఆచార్య వెలుదండ నిత్యానందరావు**
పూర్వాధ్యక్షులు, తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం
(యూనిట్ : V - 1, 2, 4)

● **డా. దాశరథుల నర్సయ్య**
విశ్రాంత అధ్యాపకులు, హైదరాబాద్
(యూనిట్ : II - 4)

● **డా. జె.భారతి**
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ
వివేకానంద ప్ర.డి.కళాశాల, హైదరాబాద్
(యూనిట్ : III - 2, 3, 4, 5)

● **డా.ఎస్.రఘు**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం
(యూనిట్ : I - 1, 3, 4, 5)

● **డా. లక్ష్మణ చక్రవర్తి**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ
తెలంగాణ విశ్వవిద్యాలయం
(యూనిట్ : II - 1)

● **డా. అట్టెం దత్తయ్య**
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ
ఎస్.వి కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం
(యూనిట్ : V - 3, 5)

● **డా. తిరునగరి శ్రీనివాస్**
కవి, విమర్శకుడు
ఆలేర్, యాదాద్రి భువనగిరి జిల్లా
(యూనిట్ : I - 2)


Scanned with OKEN Scanner

# అనంతామాత్యుడు

తెలుగు సమాజం ప్రాచీనుల నుండి ఆధునికుల వరకు గుర్తుంచుకునే కథలను అక్షరబద్ధం చేసిన గ్రంథం 'భోజరాజీయము'. పద్యరచనకు ప్రథమ సోపానమగు ఛందస్సుకు సంబంధించిన లక్షణ గ్రంథం 'ఛందోదర్పణము'. రస స్వరూప స్వభావాన్ని వివరించిన గ్రంథం 'రసాభరణము'. ఈ ప్రసిద్ధ మూడు గ్రంథాల రచయిత అనంతామాత్యుడు.

ఇతడు ఆరువేల నియోగి బ్రాహ్మణుడు. కౌండిన్యస గోత్రజుడు. అనంతామాత్యుడు పండిత వంశానికి చెందినవాడని చెప్పుకోవచ్చు. ఇతని ముత్తాత బయ్యన. మహాభారత రచయిత తిక్కనతో బయ్యన 'భవ్యభారతి' అని పిలిపించుకున్నాడు. ఈ విషయాన్ని అనంతామాత్యుడు తన 'భోజరాజీయము'లో **"క్షితికృతి కర్తృతా మహిమఁజేకొని..."** (భోజ-1-24) అనే పద్యంలో ప్రస్తుతించాడు. అనంతామాత్యుని తండ్రిపేరు కూడా 'తిక్కన'నే. తన తండ్రిని గురించి "శ్రీ వాణీ వరప్రసాదలబ్ధ వాగ్విభవ తిక్కనామత్య" అని రసాభరణము ఆశ్వాసాంత గద్యలో, **'ప్రశస్త సాహిత్యుఁ'**డని భోజరాజీయంలో పేర్కొన్నాడు. భీమరథి, మలాపహారిణి నదులు ఒక్కటిగా కలిసివచ్చి కృష్ణవేణితో సంగమించి సముద్రంలో కలిసిన ప్రాంతం గురించి చెప్పడంతో అంతర్వేది ప్రాంతం వాడుగా భోజరాజీయంలో **"విలసితంబగు కృష్ణవేణి మలాపహారిణి భీమనది నా ధరిత్రియందు..."** (భోజ-1-40) అనే పద్యం ఆధారంగా ఈ ప్రాంతాన్ని వారి నివాస ప్రాంతంగా పరిశోధకులు భావించారు. అనంతుని కాలం గురించి వివాదాలు లేవు. 'రసాభరణము' అంకితం ఇచ్చిన కాలాన్ని "జానొందన్ శకవర్షముల్ ఋతుశరజ్వాలెందులై యొప్పు..." అను పద్యంలో స్పష్టంగా తెలియజేసాడు. ఆ తిథి శాలివాహన శకం1356 ఆనంద సంవత్సర మాఘబహుళ ఏకాదశీ మంగళ వారం. దీనికి సరియైన ఆంగ్ల తిథి తేది క్రీ.శ. 1435 జనవరి 26వ తేది. దీనిబట్టి ఇతడు 15వ శతాబ్దం అని తెలుస్తుంది.

ఆయన రాసిన గ్రంథాలలో 'భోజరాజీయము' అనేది అనంతుడిని గొప్ప కవిగా నిలబెట్టింది. ఈ భోజరాజీయము నీతిబోధనలు అందించే గోవ్యాఘ్రముల కథ, వ్యాధుని కథ, వంజరుని కథ మొదలగు వాటితో నిండిన గ్రంథం. ఈ కథలు చమత్కారంగా ఉంటాయి. ఇందులో భోజుని చరిత్రను కూడా తెలిపే కథలు ఉన్నాయి. **"ఇక్కావ్యంబు సర్వజనాకర్ణనీయంబై భోజరాజీయం బనుపేరం బరగు"** (భోజ.1.87) **"సూత్రకథ భోజరాజచరిత్ర మనెడునట్టి ధర్మరీతులు నీతుల్, చిత్రకథలై తలిర్పఁగ"** (భోజ.1.89) అని అనంతుడు చెప్పినట్లుగానే ఇందులో భోజచరిత్రం సూత్రప్రాయంగా గ్రహించి ధర్మాలను, నీతులను ఉపదేశించాడు. ఈ గ్రంథం రెండువేలకు పైగా గద్యపద్యాలతో కూడిన ఏడాశ్వాసాల గ్రంథం.



Scanned with OKEN Scanner